**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.11.2018.**

# 'చేరువ' నేర నియంత్రణ 2వ వాహనాన్ని ప్రారంభించిన క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారు

సమాజంలో వివిధ రకాల నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటికి అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో "చేరువ" నేర నియంత్రణ అవగాహన వాహనాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి విజయవాడ రహదారులపైకి తీసుకురావడం జరిగింది.

ప్రస్తుతం ఒక చేరువ వాహనం ద్వారా విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధి నందు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిల్లో వివిధ అంశాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించి అప్రమత్తం చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు గాను అదనంగా మరో 'చేరువ' నేర నియంత్రణ అవగాహన వాహనాన్ని ది.17.11.18న విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సీటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న ఆపరేషన్ కమాండ్ & కంట్రోల్ వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాచవరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సహేరా, మహిళా శక్తిటిమ్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యంగా ఈ వాహనం ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళా సంబంధిత నేరాలు, ఈవ్‌టీజింగ్, పోర్ట్ లయన్ పోలీస్ యాప్, మహిళా మిత్ర, బాలమిత్ర, వృద్ధమిత్ర, డోర్ లాక్ మానిటరింగ్ సిస్టం గురించి వివరించి సామాజిక చైతన్యం తీసుకురావడం జరుగుతోంది. అలాగే ఈ మధ్య కాలంలో పోలీసు శాఖ వినూత్నంగా ప్రారంభించిన పోలీస్ వాటప్స్ నంబరు, ఇంటర్‌సెప్టర్ వాహనాలు మరియు ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ అమలు చేస్తున్న వివిధ వినూత్న కార్యక్రమాలు, వాటి ద్వారా అందించే సేవలు, పని తీరు మరియు విధి విధానాల గురించి విస్తృతమైన ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించి, అప్రమత్తం చేయడం ద్వారా మెరుగైన పురోగతి సాధించడం జరుగుతోంది.

-- xx --